www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 27 జులై 2024



నేడు 'భారతీయ న్యాయ సంహిత' సదస్సు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

బిజెపి ప్రభుత్వం 'భారతీయ న్యాయ సంహిత' పేరుతో అమల్లోకి తెచ్చిన మూడు క్రిమినల్ చట్టాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని ఉపసంహరించుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు సదస్సు జరగనుంది. ఈ మేరకు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్వీ లా కళాశాల విద్యార్థులకు విస్తృతంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సదస్సుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు సుంకల రాజేంద్రప్రసాద్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందరాపు మురళి హాజరుకానున్నారు. అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్యవాదులు, న్యాయవాదులలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కరపత్రాలను పంచిన వారిలో నాయకులు ఎస్.జయచంద్ర, పి.సాయిలక్ష్మి, రవి, గిరి, జెఎసి ఛైర్మన్ గండికోట నాగ వెంకటేష్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గండికోట చిన్నబాబు పాల్గొన్నారు.

త్వరలో ఉచిత డిఎస్సీ కోచింగ్

- ఎన్టీఆర్ ట్రస్టు స్కూలు ఏర్పాటుకు చర్యలు
- కుప్పంలో ముగిసిన నారా భువనేశ్వరి పర్యటన

ప్రజాశక్తి - కుప్పం టౌన్

మహిళల సంక్షేమం, ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్టు ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్టు సిబ్బందితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. తదనంతరం విలేకరుల సమావేశంలో భువనేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టును సేవా భావంతో చంద్రబాబు స్థాపించినట్టు తెలిపారు. ఆయన ఏ స్ఫూర్తితో ట్రస్టును స్థాపించారో... ఆ స్ఫూర్తిని తాను, తన సిబ్బంది ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. కుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మహిళా సంక్షేమమే ధ్యేయంగా పెట్టినట్టు తెలిపారు. మహిళలకు బట్టలు కుట్టడం నేర్పిస్తే వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడతారని తాము భావిస్తున్నట్టు తెలిపారు. కేవలం కుట్టు మిషన్లతోనే తాము ఈ కార్యక్రమాలు ఆపడం



లేదని, మరిన్ని ఆలోచనలు ఉన్నాయన్నారు. బట్టల ఫ్యాక్టరీల వారితో చర్చించి, వారికి అవసరమైన రీతిలో బట్టలు కావాలో వాటిని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో శిక్షణ పొందిన వారితో కుట్టించి ఫ్యాక్టరీకి అమ్మేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైర్ బుట్టలు, ఇతర చేతి పనులు ఏమైతే మహిళలకు ఆసక్తి ఉంటుందో వాటిలోనూ శిక్షణ ఇచ్చి ముందుకు తీసుకెళ్తామన్నారు. శిక్షణ తీసుకున్న మహిళలకు కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి వారు మరింత అభివద్ధి చెందేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా స్కూలు ఏర్పాటు చేసి, పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. కుప్పం నియోజకవర్గంలో నిరుద్యోగ మహిళలకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఉచితంగా డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. హైదరాబాద్ లో పెట్టిన విధంగా ఉచిత ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ను కుప్పంలో పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అనంతరం పిఇఎస్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మహిళలకు ఎన్టీఆర్ ట్రస్టు తరపున కుట్టు మిషన్లను అందించారు. ఎన్టీఆర్ ట్రస్టు సిఇఒ రాజేంద్రకుమార్, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. నాలుగు రోజుల నారా భువనేశ్వరి పర్యటనలో 977 వినతులు అందాయి. అత్యధిక భాగం భూ సమస్యలే కావడం గమనార్హం. తన పర్యటన విజయవంతంగా ముగిసినందుకు చివరి రోజు శుక్రవారం గ్రామ దేవత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మను దర్శించుకున్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ద్రోహం : సిపిఎం

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం ద్రోహం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం సంయుక్త ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వందవాసి నాగరాజు మాట్లాడుతూ టిడిపి ఎంపిల మద్దతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి, ఈ రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని అందరూ ఊహించారని, కానీ బిజెపి తన నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తూ బిజెపి పాలిత రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు అప్పుగా మంజూరు చేసి, రాష్ట్రాన్ని మరింత అప్పుల్లోకి నెట్టిందన్నారు. పోలవరం ముంపు బాధితులకు తక్షణం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్పు ఇచ్చినందుకే రాష్ట్రంలోని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు సంబరాలు చేసుకోవం దారుణమన్నారు. ప్రత్యేక హోదా డిమాండ్ చేసిన బీహార్‌రాష్ట్రానికి 56వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించిందన్నారు. రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేస్తూ ప్రత్యేక హోదా ప్రకటించి నిధులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి అంటే టిడిపి ఎందుకు దాసోహం అవుతుందో అర్థం కావడం లేదన్నారు. సిపిఎం సత్యవేడు నియోజకవర్గం ఇన్‌ఛార్జి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలు పరిష్కరించకుండా అధికారులు ఉన్నవారికే ఊడిగం చేస్తున్నారన్నారు. కుక్కంబాకం రెవెన్యూలో సర్వే నంబర్ 81లో 82 ఎకరాల



ప్రభుత్వ భూమిని స్థానికేతరులు కబ్జా చేస్తుంటే అధికారులు వారికే వత్తాసు పలుకుతున్నారన్నారు. పద్మావతిపురం దళితులు కాటూరు రెవెన్యూ సర్వేనంబర్ 29లో సాగు చేసుకుంటున్న తొమ్మిది ఎకరాల భూమికి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గాజులపెళ్లూరు రెవెన్యూలోని గొర్రెపూడి భూములను స్థానిక దళిత గిరిజనులకు ఇవ్వాలన్నారు. అధికారులు స్పందించకుంటే ఆయా భూముల్లో ఎర్రజెండా నాటి పేదలకు పంచుతామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. వ్యకాసం జిల్లా అధ్యక్షులు ఎన్.రమణయ్య, బాలగురవయ్య, తిరుపాలు, సుబ్బయ్య, జెకె రమణయ్య, కృష్ణమ్మ, మల్లెమ్మ, పద్మ, పూలరాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు తిరుపతిలో విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి పట్టణ పరిధిలోని విద్యుత్ ఉపకేంద్రములలో నిర్వహణ మరమ్మతులు వలన భవాని నగర్ విద్యుత్ కేంద్రము పరిధిలో గల కొర్లగుంట, మధుర నగర్, రైల్వే కాలనీ, సుందరయ్య నగర్, భవాని నగర్, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, తుడ రోడ్డు, తిలక్ రోడ్డు, వివి మహల్ రోడ్డు , తుడా రోడ్డు ప్రాంతాలలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది. వినియోగదారులు సహకరించాలని తిరుపతి పట్టణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వాసుదేవ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించండి: కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా వత్తి నైపుణ్య అభివద్ధి కమిటీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా వత్తి నైపుణ్య అభివద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువత వారు కోరుకుంటున్న రంగంలో దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించాలని పరిశ్రమలు, ఎంప్లాయిమెంట్, డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. జాబ్ మేళాల ద్వారా ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ ద్వారా ఉపాధి కల్పించవలసిందిగా సూచించారు. డిస్ట్రిక్ స్కిల్ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభావతి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జడ్ఎం ఎపిఐఐసి, రీజనల్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఎన్ శ్యామ్మోహన్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌కు రోడ్డు వేయాలని వినతి

ప్రజాశక్తి - రేణిగుంట

రేణిగుంట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే బీసీ హాస్టల్‌కు సిసి రోడ్డు వేయాలని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ చంద్రశేఖర్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. జెవివి నాయకులు కుప్పస్వామి, వెంకటరమణ, రవీంద్ర, నరసింహులు మాట్లాడుతూ మట్టిరోడ్డు కావడంతో వర్షం వచ్చినపుడల్లా పిల్లలు జారిపడుతున్నారన్నారు. గతంలో ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. మానవతాదృక్పథంతో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు వేయాలని కోరారు. చంద్రశేఖర్ స్పందిస్తూ ఆర్థిక వెసులుబాటును బట్టి రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు.

టిడిపి నేతలపై కేసు నమోదు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి మండలం సుబ్రహ్మణ్యం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పై దౌర్జన్యానికి పాల్పడిన టిడిపి స్థానిక నాయకులు తాళ్లూరి జయచంద్ర నాయుడు, తాళ్లూరి మురళీ నాయుడు, తాళ్లూరి గోపి నాయుడు, మచ్చల కష్ణయ్య, గోనగోడు వెంకటయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు లను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గురువారం బాలాయపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లిన ఈ ఐదుగురు తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన దరిమిలా తాము ఎవరు అనుకుంటే వారు ఇక్కడ ఉద్యోగాలు చేయాలని, ఆశా వర్కర్ కష్ణవేణిని తక్షణం ఉద్యోగం నుంచి తొలగించాలని ఆమెకు వ్యతిరేకంగా డిఎంహెచ్ఓ కి నివేదిక పంపాలని డాక్టర్ పై ఒత్తిడి తెచ్చారు. డాక్టర్ తిరస్కరించటంతో ఆమెపై అసభ్య పదజాలంతో దాడికి యత్నించారు. దీనిని సిఐటియు తీవ్రంగా భావిస్తోందని, స్వయానా కలెక్టర్ రాజకీయ వేధింపులపై హెచ్చరించిన తర్వాత కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు బరితెగించి ఈ రకమైన దాడులకు పాల్పడటం తీవ్రమైనదిగా తాము భావిస్తున్నామని అన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే రామకష్ణ బంధువులుగా చెప్పుకుంటున్న నిందితుల పట్ల తెలుగుదేశం పార్టీ వైఖరి ఏమిటో ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులను తిరుపతి జిల్లాలో మానుకోకపోతే తెలుగుదేశం పార్టీ నాయకులకు వైసీపీకి పట్టిన గతే ఎదురవుతుందన్న విషయాన్ని విస్మరించ రాదని హెచ్చరించారు.

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోవాలి : డిఇఒ

ప్రజాశక్తి -రేణిగుంట

నేటి విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ పి.శేఖర్ తెలిపారు శుక్రవారం రేణిగుంట మండలం కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తహ 2024 డిజిటల్ నైపుణ్య దినోత్సవం సందర్భంగా రీజినల్ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో మొబైల్ సైన్స్ బస్సును ప్రారంభించారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం అలవర్చుకొని, సాంకేతిక పరికరాలు వాడాలని కోరారు తర్వాత ఉపాధ్యాయులు వాడుతున్న డిజిటల్ పరికరాలను పరిశీలించారు. డీఎస్ఓ భాను ప్రసాద్, ఏ ఎం ఓ శివ శంకర్, సీఎంవో సురేష్, ఏ ఎల్ ఈ ఎస్ ఓ శ్రీధర్, ఏ ఎమ్ ఎం ఓ మధు , ఎంఈఓ లు ఇందిరా దేవి ,రంగనాథ్, హెచ్ఎం మురళి, సైన్స్ ఉపాధ్యాయులు నీలకంఠం , నాగరాజు, మురళి ,యుటిఎఫ్ జిల్లా నాయకులు ముత్యాల రెడ్డి పాల్గొన్నారు



పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - ఏర్పేడు

ఏర్పేడు మండలం కోబాక గ్రామంలో కైలాసం, శ్రీనివాసులు అనే రైతుల వరి పొలాన్ని అడవిపందులు తొక్కేసి నష్టం కలిగించాయని పత్రికల్లో వార్తలు రావడంతో వ్యవసాయ శాఖ అధికారి వాణి, అటవీ అధికారి శోభ రైతుల పొలాలను పరిశీలించారు. 33శాతం కంటే తక్కువ ఉండడంతో నష్టపరిహారానికి అర్హత లేదన్నారు. అనంతరం అడవిపందుల బారినుంచి పంటలను ఎలా కాపాడుకోవాలో వివరించారు. అడవిపందుల సంచారాన్ని నివారించడానికి చర్యలు చేపడతామని తెలిపారు.

రెడ్‌క్రాస్ సొసైటీకి 'జిందాల్' రక్తనిధి పరికరాలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రానికి కార్పొరేట్ సామాజిక బాధ్యతగా జిందాల్ పవర్ లిమిటెడ్ సింహపురి యూనిట్ వారు రూ.12లక్షల విలువైన రక్తనిధి పరికరాలు, ఏసీలు, కంప్యూటర విత్ ప్రింటర్ వితరణ చేయడం అభినందనీయమని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జిందాల్ పవర్ లిమిటెడ్ హెడ్ కె.శ్రీనివాసరావు, సిఎస్ఆర్ హెడ్ జోబిన్ మ్యాథ్యూస్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. లైసెన్సింగ్ అధికారి ఖలీల్, ఐఆర్సిఎస్ తిరుపతి జిల్లా బ్రాంచ్ వైస్ చైర్మన్ బి.శ్రీకాంత్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ జి ప్రతీత్ పాల్గొన్నారు

పిల్లల అభివృద్ధి వ్యత్యాసాలపై సదస్సు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

చిన్నపిల్లల్లో అభివృద్ధి వ్యత్యాసాల గుర్తింపు, ముందస్తు చర్యలపై రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సును శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ఎస్వీ వైద్య కళాశాల రుయా ఆసుపత్రి చిన్నపిల్లల విభాగంలో యునైటెడ్ నేషనల్ చిల్డ్రన్స్ ఫండ్ (యునిసెఫ్) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు విషయాలపై చర్చించారు. అందులో కొన్ని ప్రాథమిక నియమాలు... పిల్లలకు కనీసం క్రియాత్మక దృష్టి ఉందో లేదో నిర్ణయించుకోవాలని, కనిష్టంగా ఉంటే, స్పర్శ , శ్రవణ ఇన్‌పుట్‌లను ఉపయోగించాలన్నారు. పిల్లవాడు ఏమి చేయగలడో అలాగే అతను/ఆమె ఏమి చేయలేదో గుర్తించాలన్నారు. వయస్సుకి తగిన జోక్యాలు కాకుండా ఫంక్షనల్ ప్రొఫైల్, పనితీరు ప్రకారం లక్ష్యాలను సెట్ చేయాలన్నారు. బిగుతుగా ఉండే కండరాలను



రిలాక్స్ చేయాలన్నారు. ఏడుస్తున్న పిల్లవాడిని శాంతింపజేయడానికి తల్లి ఉనికిని, స్పర్శను ఉపయోగించాలన్నారు. అంశాల మీద చర్చ సమావేశం చిన్నపిల్లల వైద్యాధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్. పి ఏ చంద్రశేఖరన్ ,తిరుపతి జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీహరి, ఎస్ వి వైద్య కళాశాల చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్. డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

విద్యా సామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి -రేణిగుంట

రేణిగుంట మండలం గురవరాజు పల్లి యానాది కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా విద్య సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అకాడమిక్ మెయింటెనెన్స్ ఆఫీసర్ శివశంకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సురేష్, ఏ ఎల్ ఎస్ సి ఓ శ్రీధర్, ఎం ఈ ఓ లు ఇందిరా దేవి, రంగనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఏ ఎం ఓ శివ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకగ్రతతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, సురేష్ పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో పెట్టుబడి తగ్గింపు

ప్రజాశక్తి - వెంకటగిరి

భూసార పరీక్షలతో రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని, అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఎడిఎ భాస్కరయ్య తెలిపారు. వెంకటగిరి మండలం పెట్లూరు గ్రామంలో 'ఆత్మ' సహకారంతో భూసార పరీక్షలు, ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్ష ఫలితాలను బట్టి అవసరమైన వరకే ఎరువుల వాడకం వల్ల ఖర్చు తగ్గుతుందని తెలిపారు. వెంకటగిరి డివిజన్ ఎడిఎ నాగార్జున, ఎఒ వేణుగోపాలరావు, మండల వ్యవసాయ అధికారి సుజాత, గ్రామ వ్యవసాయ సహాయకురాలు వరలక్ష్మి, టివిఎస్ ట్రస్టు సభ్యులు సతీష్, కేశవ రైతులకు వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు.

'బుట్ట భోజనం'

రుచి మరువకుంటినే..


కమ్మని విందుకు కేరాఫ్ సుబ్బయ్యగారి హోటల్



ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఏడు దశాబ్దాల చరిత్ర గల సుబ్బయ్య హోటల్ ఇప్పుడు తిరుపతిలో అడుగు పెట్టి ఏడాది పూర్తి చేసుకుంది. కాకినాడ వెళ్తే తప్పకుండా సుబ్బయ్యగారి హోటల్‌లో భోజనం చేయాలని చెబుతారు. సుమారు ఆరు దశాబ్దాలుగా ఆహార ప్రియుల అభిమానం చూరగొన్న ఈ హోటల్ హైదరాబాద్‌లోనూ అడుగుపెట్టింది. మే 28న అమీర్‌పేటలో కొత్త శాఖను ఆరంభించింది. ఇంతకు ముందే కూకట్‌పల్లి, మలక్‌పేట, కొండాపూర్‌లో శాఖలను ఏర్పాటు చేసింది. మరి.. ఈ హోటల్ ప్రత్యేకతలు ఏమిటో తెలుసుకుందామా!

సుబ్బయ్యగారి హోటల్‌కు దాదాపు 69 ఏళ్ల ఘన చరిత్ర ఉంది. ప్రకాశం జిల్లా నుంచి కాకినాడకు వలస వచ్చిన సుబ్బయ్య 1950లో పది మందితో కలసి కాకినాడలో చిన్న మెస్ ఏర్పాటు చేశారు. అప్పట్లో ప్లేటు భోజనం కేవలం 50 పైసలకు విక్రయించేవారు. 1955లో ఈ మెస్‌ను 'శ్రీకష్ణ విలాస్' పేరుతో హోటల్‌గా మార్చారు. ఉభయ గోదావరి జిల్లాలోనే ఫేమస్ శాఖాహార హోటల్‌గా పేరొందిన ఈ హోటల్ హైదరాబాద్‌లో అడుగుపెట్టిన కొద్ది రోజుల్లోనే ఆహార ప్రియుల మనసు దోచుకుంది. ఈ హోటల్‌ను ఏర్పాటు చేసిన సుబ్బారావు కస్టమర్లను ఎంతో మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తూ కడుపు నిండా భోజనం పెట్టేవారు. దీంతో కస్టమర్లు ఆ హోటల్‌ను 'సుబ్బయ్య హోటల్' అని పిలిచేందుకే ఇష్టపడేవారు. చివరికి ఆ పేరే బ్రాండ్‌గా మారింది. 'సుబ్బయ్యగారి హోటల్'గా ఆహార ప్రియుల మనసు దోచుకుంటోంది.



ఒక్కో ప్రాంతానికి ఒక్కో రుచి


హైదరాబాద్‌లో తొలి శాఖను కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, రోడ్ నెం.4లో ప్రారంభించారు. ఈ హోటల్ ఆంధ్ర వంటకాలకు పెట్టింది పేరు. ముఖ్యంగా పునుకుల కూర భలే రుచిగా ఉంటుంది. అలాగే.. ఇక్కడ బుట్ట భోజనం భలే ఫేమస్. రూ.315 పెట్టి బుట్ట భోజనం కొనుగోలు చేస్తే ముగ్గురికి సరిపోతుంది. ఇందులో 12 రకాల వంటకాలను ఇస్తారు. ఇక్కడికి వెళ్తే కస్టమర్లను సిబ్బంది మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తారు. రాగి గ్లాసుల్లో మంచి నీళ్లు ఇస్తారు. అరటి ఆకుల్లో వివిధ రకాల స్వీట్లు, పులిహోరా, పుదీనా రైస్, వెజ్ బిర్యానీ వంటివి వడ్డిస్తారు. బూరెల్లో నేయి వేసి మరీ ఇస్తారు. మీకు ఓపిక ఉండాలేగానీ...30 రకాల వంటకాలను ఒకేసారి రుచిచూడొచ్చు. చివర్లో తాగేందుకు చల్లని మజ్జిగా, కిళ్లీ ఇస్తారు. తిరుపతి సుబ్బయ్య హోటల్ ధరల ప్రకారం. ఫుల్ మీల్స్ రూ.289. ఇందులో 30 రకాల వంటకాలను వడ్డిస్తారు. సింగిల్ మీల్స్ 8 రకాలు. బుట్టభోజనం 15 రకాలు. జీడిపప్పు బూరి, బిర్యానీ, పులిహోర, ముంత పెరుగు, బెల్లం గారెలు, గుత్తి వంకాయ, దొండకాయ, నేతి బూరెలతో పాటు సుమారు వివిధ రకాల గోదావరి రుచులను ఒకేసారి ఆస్వాదిస్తూ తినొచ్చు. పార్సిల్ రూ.399, నేడు తిరుపతిలో కూడా ఈ శాఖను ఏర్పాటు చేసి ఏడాది పూర్తవుతుందని ఆ హోటల్ తిరుపతిశాఖ మేనేజరు కృష్ణ 'ప్రజాశక్తి'కి తెలిపారు. రెస్టారెంట్, స్వీట్స్, బ్యాంకెట్ హాల్, ప్రీమియమ్ రూమ్స్‌తో తిరుపతిలోని పద్మావతిపురంలో ఏర్పాటు చేసిన సుబ్బయ్యగారి హోటల్ అనతి కాలంలోనే అందరి మన్ననలను పొందింది. దేశ నలుమూలల నుంచి, విదేశాల నుంచి సైతం యాత్రికులు తిరుపతికి వస్తుంటారు. శ్రీవారి దర్శనార్థం అనేక ప్రాంతాలు, బాషలు, భిన్నమైన బౌగోళిక అంశాలతో కూడిన ప్రాంతవాసులు వస్తుంటారు. వారందరి అభిరుచులకు తగ్గట్టు, నాణ్యమైన, శుభ్రమైన తాజా శాఖహార పదార్థాలను రుచికరంగా అందిస్తున్నామన్నారు. దీన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒకరు సుబ్బయ్యగారి హోటల్‌కు విచ్చేసి, తమ రుచులను ఆస్వాదించాలని సూచించారు. వివరాలకు 9542568888 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు

'సంపద' సృష్టించని 'డంపింగ్‌యార్డులు'

- మరమ్మతుకు నోచుకోని చెత్త వాహనాలు
- అంబాసిడర్లకు అందని జీతభత్యాలు


ప్రజాశక్తి - రామచంద్రాపురం

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చెత్తతో సంపద సష్టించేందుకు గ్రామపంచాయతీలలో డంపింగ్ యార్డ్స్‌ను లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించింది. ఆ డంపింగ్ యార్డను గత వైసిపి ప్రభుత్వం సక్రమంగా నిర్వహించకపోవడంతో డంపింగ్ యార్డులు శిథిలమయ్యాయి. రామచంద్రాపురం మండలంలో 23 పంచాయితీలకు గాను 8 పంచాయతీలలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో అప్పటి కలెక్టర్ ప్రద్యుమ్న ప్రభుత్వ స్థలాలలో డంపింగ్ యార్డ్‌లను నిర్మించారు. మండలంలో అనుపల్లి, కొత్త వేప కుప్పం, ఎన్ ఆర్ కమ్మపల్లి, కుప్పం బాదురు, గంగిరెడ్డిపల్లి, , నడవలూరు, వెంకట్రామాపురం, కమ్మపల్లి గ్రామాలలో శాశ్వత రేకుల షెడ్లను నిర్మించారు. చెత్తతో వర్మి కంపోస్టు తయారు చేసేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చెత్త తొట్టెలను ఏర్పాటు చేశారు. అలాగే చెత్తను సేకరించేందుకు 2019 సంవత్సరంలో రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి నిధులతో ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో చెత్త సేకరణ కోసం స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్స్, 23 ఎలక్ట్రానిక్ చెత్త వాహనాలను కొనుగోలు చేసి పంచాయతీలకు అందజేశారు. ప్రతి పంచాయతీలో చెత్తను సేకరించేందుకు


షెడ్డు రేకులు మాయం

అంబాసిడర్లను గ్రామపంచాయతీ నియమించుకుంది. గత కొంతకాలంగా ఎలక్ట్రానిక్ వాహనాల ద్వారా చెత్త సేకరణ చేపట్టారు. గ్రామాలలో చెత్త కుప్పలు లేకుండా శుభ్రంగా కనిపించాయి. కానీ ఎలక్ట్రానిక్ చెత్త సేకరణ వాహనాలు మరమ్మతుకు గురై మూలన పడ్డాయి. వాటిని మరమ్మతులు చేయించడం కోసం గ్రామపంచాయతీలో నిధులు లేక వానకు తడిచి ఎండకు ఎండుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు వచ్చిన 14, 15 ఫైనాన్స్ నిధులను గ్రామ పంచాయతీల ఖాతాల నుండి ఇతర పథకాలకు మళ్లించడంతో గ్రామ పంచాయతీలలో నిధులు లేక వాటి నిర్వహణ రాను రాను కుంటుబడింది. గ్రామపంచాయతీలలో చెత్తను సేకరించేందుకు ఏర్పాటు చేసుకున్న అంబాసిడర్లకు సంవత్సరం రోజులుగా జీతాలు అందకుపోవడంతో కుటుంబాన్ని పోషించలేక 'జీతాలు రామచంద్రా...అన్నమో రామచంద్రా' అంటూ విధులు నిర్వహిస్తున్నారు. డంపింగ్ యార్డ (సంపద కేంద్రాలు) నిర్వహణ, అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో ఎన్ ఆర్ కమ్మపల్లి డంపింగ్ యార్డ్ వద్ద ఉన్న సంపద కేంద్రానికి అమర్చిన ఇనుప రేకులను దొంగతనంగా తీసుకెళ్లారు. చెత్తను సేకరించేందుకు వాహనాలు మరమ్మతులకు గురి కావడంతో గ్రామాలలో చెత్త పేరుకుపోయినది. చెత్త వాహనాలనూ మరమ్మతులు చేయించాలని గ్రామాలలోని ప్రజలు కోరుతున్నారు. తమకు ఇవ్వాల్సిన జీతాల బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని అంబాసిడర్లు కోరుతున్నారు.

నిర్వహణ పటిష్టం చేస్తాం : ప్రత్యూష, ఎంపిడిఒ



మండలంలో ఎనిమిది గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డులను ప్రభుత్వాలు నిర్మించాయి. వాటి నిర్వహణ ఎలా ఉందో పరిశీలించి పటిష్టం చేసేందుకు కృషి చేస్తాం. నిరుపయోగంగా ఉన్న యార్డులను ఉపయోగంలోకి తెస్తాం. చెత్త సేకరణ వాహనాలను మరమ్మతులు చేయించి గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు చేపడతాం. అంబాసిడర్లకు జీతాలు ఇంకా జమ కాలేదు. పంచాయతీలకు నిధులు వచ్చిన వెంటనే అందజేస్తాం.

ఎస్‌వియూలో వాహనంతో ఢీ

- బయట వ్యక్తుల రాకపోకలతో ఇబ్బందులు
- భయాందోళనలో విద్యార్థులు

ప్రజాశక్తి - క్యాంపస్ : గతంలో 'ప్రజాశక్తి'లో 'వర్సిటీలో విద్యార్థులకు భద్రత ఏదీ?' అనే అంశంపై పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. అయితే గత ప్రభుత్వ పాలనలో ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఆ పాపం నేడు విద్యార్థుల పాలిట శాపం అయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని విద్యార్థులకు సరైన భద్రత కల్పించాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 9.30- 10 గంటల ప్రాంతంలో విద్యార్థులు కళాశాలకు బయలుదేరుతున్నప్పుడు ప్రకాశం రోడ్డు వద్ద వున్న సర్కిల్లో బయట వ్యక్తులకు చెందిన టాటా సుమో విద్యార్థిని వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో విద్యార్థులకు చేతికి, కాలికి గాయాలు తగిలి విరిగిపోయాయి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బయట వ్యక్తులు వర్సిటీకి సంబంధం లేని వ్యక్తులు స్కూటర్లు, వాహనాల్లో రైడింగ్‌లతో పాటు ఆ సాంఘిక కార్యక్రమాలను నిర్వహించేందుకు వర్సిటీని తమ అడ్డాగా చేసుకున్నారు. ముఖ్యంగా వర్సిటీలో భద్రతా వ్యవస్థలో ఉన్న ఉద్యోగులు కొంతమంది రిటైర్డ్ అయ్యారు. మరి కొంత మంది ప్రమోషన్లపై వెళ్లిపోవడంతో భద్రత కల్పించే విభాగంలో వాచ్‌మ్యాన్ల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. గతంలో ఉన్నతాధికారులు వర్సిటీ భద్రతను గాలికి వదిలేయడంతో విద్యార్థులకు, పరిశోధకులకు, ఆచార్యులకు పట్ట పగలే భద్రత కరవయ్యే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రస్తుతం ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని, వర్సిటీలో భద్రతను పెంచి, పూర్తిస్థాయిలో బయట వ్యక్తులపై నిఘా ఉంచాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

తిరుపతి ఎయిర్‌పోర్టు పేరు మార్పు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాష్ట్రంలోని ఎయిర్‌పోర్టుల పేర్లకు సంబంధించి ప్రతిపాదనలు కేంద్రానికి పంపించింది. తిరుపతి ఎయిర్‌పోర్టును శ్రీవేంకటేశ్వర, విజయవాడ విమానాశ్రయానికి నందమూరి తారకరామారావు, కర్నూలు ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేర్లను ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు విమానాశ్రయాలకు పేర్లను సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినట్లు పౌరవిమానయాన సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ పార్లమెంట్ సమావేశాల్లో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. తిరుపతి విమానాశ్రయం 1999 సంవత్సరంలో శ్రీ వెంకటేశ్వర విమానాశ్రయం పేరు మార్పుగా అప్పట్లో ప్రతిపాదించగా అప్పటి ఎన్ డి ఏ ప్రభుత్వం పేరు మార్పునకు టిటిడి కొంత ఆర్థిక సహాయం ఇవ్వాలని కేంద్ర విమానయాన శాఖ కోరింది. అయితే టీటీడీ అంత నిధులు ఇవ్వడానికి నిరాకరించింది. అప్పట్లో పేరు మార్పు సాధ్యం కాలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం రావడంతో విమానాశ్రయ పేరు మార్పునకు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనలపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

జెడ్‌పి హైస్కూలు హెచ్‌ఎంకు సన్మానం

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: నారాయణ వనం మండలం పాలమంగళం జెడ్‌పి ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయ రాలు డి మనోహ రమ్మను, ఉపాధ్యా యు లను పుత్తూరు డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ప్రభాకర్ రాజు నేతృత్వం లో పాలమంగళం గ్రామస్థులు ఘనం గా సన్మానించారు. గత సంవత్సర కాలంలో ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ట్రిపుల్ ఐటి సీట్లు సాధించడంలోనూ, ఎన్ఎంఎంఎస్‌లోను ఎంపిక కావడంలోనూ, అనేక జిల్లా స్థాయి పోటీల లోను ఈ పాఠశాల అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ విజయాన్ని గుర్తించిన గ్రామస్థులు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులను సన్మానించారు. ఈ కార్యక్రమా నికి పుత్తూరు ఉప విద్యాశాఖాధికారి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను ప్రశంసించారు. గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి: జడ్జి

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్: విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని వెంకటగిరి సివిల్ జడ్జి అనూష పేర్కొన్నారు. వెంకటగిరి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం న్యాయవిజ్ఞాన ప్రతిజ్ఞ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ సంగమేశ్వర రావు, ఎస్సై జక్య నాయక్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు రాజేష్, వాసు, రాజారావు,మహిళా న్యాయవాదులు, ఐ హెచ్ టి ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

సౌకర్యాలు మెరుగుపరచండి..

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి రైల్వేస్టేషన్లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు స్టేషన్ మాస్టర్ సంగీతలక్ష్మికి వినతి పత్రం అందించారు. శుక్రవారం చంద్రగిరి రైల్వే స్టేషన్లో రైల్వే ప్రయాణికుల సౌకర్యాలపై ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చంద్రగిరి రైల్వే స్టేషన్ సలహా కమిటీ సభ్యులు సంగీతం దొరస్వామి, కే గురవయ్య, వెంకట్ రెడ్డి, మోహన్ రాజు, నరేష్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. స్పందించిన ఆమె సమస్యలను రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అక్రమ నిర్మాణం ఆపాలని వినతి

ప్రజాశక్తి - బాలాయపల్లి : మండలంలోని మేట్పూరు గ్రామ రోడ్డు సర్వేనెంబర్ 8లో 1985లో దళితులకు పట్టాలు ఇచ్చారని ఆ స్థలంలో అగ్రకులానికి చెందిన శివరాం ప్రసాద్, శంకరయ్యలు ఆక్రమించి అక్రమంగా కట్టడాలు కడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దారుకు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మేట్పూరు గ్రామ దళితులు మాట్లాడుతూ దళితులమైన తమను బెదిరిస్తూ తమకిచ్చిన పొలాలలో అక్రమ కట్టడాలు కట్టుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వినతి వ్యక్తం చేశారు. దళితుల స్థలమును ఆనుకొని కారదం పెద్దయ్య, కారదం డిల్లయ్య, పొందయ్యలకు ఒక్కొక్కరికి 5 సెంట్లు చొప్పున ఇంటికి స్థలం కేటాయించారని ప్రభుత్వం తమకు ఇచ్చిన వ్యవసాయ పొలాల్లో హద్దులు చూపించి అగ్రకులాలను అక్రమాల కాపాడాలని కోరారు. తహశీల్దారు పుల్లారావు మాట్లాడుతూ సంఘటన స్థలానికి వెళ్లి వెంటనే పరిశీలించి అక్రమ కట్టడాలు కట్టి ఉంటే స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి : ఇన్‌ఛార్జి విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతికత అందిపుచ్చుకోవాలని వర్సిటీ ఇన్‌ఛార్జి విసి ఆచార్య వి ఉమ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం "ఐడియా స్పార్క్" అనే రెండు రోజుల ఆన్‌లైన్ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉప కులపతి , ఐఐసి అధ్యక్షులు ప్రొఫెసర్ వి ఉమ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజని, కంప్యూటర్ సైన్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ వి. సరిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె ప్రశాంతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్లుపై ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ఆర్‌డియం థియేటర్ నుండి స్థానిక పెట్రోల్ బంక్ వరకు ట్రాఫిక్ నియంత్రించేందుకు రోడ్డు పక్కనే అడ్డుగా వున్న దుకాణాలను పుత్తూరు సిఐ ఓబులేసు ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. పట్టణంలో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని వాటి నివారణకు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ట్రాఫిక్ సమస్యకు అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు.

ఆకట్టుకుంటున్న ప్రదర్శనలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: స్థానిక మహతి ఆడిటోరియంలోజాతీయ నాటకోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న నాటక, నాటిక ప్రదర్శనలు ఆహుతులన్ని ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం నిర్వహించిన శాస్త్రీయ జానపద నృత్య ప్రదర్శనలు, శ్రీకృష్ణ కమలపాలిక పద్య నాటకాన్ని చీకటి పువ్వు సాంఘిక నాటక వలువైనని ఆలరించాయి. ప్రముఖ పౌరాణిక సాంఘిక నాటక రచయిత, బహు నంది బహుమతుల గ్రహీత పల్లేటి లక్ష్మీ కుల శేఖరు సాహితీ పరిశోధ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బి.ఋషి రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, మల్లం గణేంద్ర, పలువురు కళాకారులు, కళా ప్రియులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి: ఎంపిడిఓ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ, గ్రామ పంచాయతీ సచివాలయంలో చేపట్టిన ప్రత్యేక ఆధార్ నమోదు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో త్రివిక్రమరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ నుండి బుచ్చినాయుడు కండ్రిగ సచివాలయంలో మండల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి ఇందిరా, సచివాలయ మహిళా పోలీస్ కాంచన ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎస్‌వియు టైం స్కేల్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

ప్రజాశక్తి - క్యాంపస్: ఎస్వీ యూనివర్సిటీ టైం స్కేల్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు దామచర్ల మధుసూదన్ నాయుడును తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కే రామ్మోహన్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల అవకతవకలపై విచారణ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: యర్రావారిపాలెం మండలంలో 2023- 24 సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులకు 12 పంచాయతీలలో పది రోజులుగా జరిగిన ఆడిటింగ్ పై శుక్రవారం సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ హాజరయ్యారు. సంవత్సర కాలంలో మండల వ్యాప్తంగా 1567 ఉపాధి పనులు నిర్వహించారని వాటికి రూ.11 కోట్లు ఖర్చు అయిందని మండల ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు. దీనిపై నిర్వహించిన ఆడిట్లో డిఆర్‌పిలను, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లను బహిరంగ సభలో విచారించారు. ఈ విచారణలో 12 పంచాయతీలో అక్కడక్కడా వర్కులు చేయకపోయినా బిల్లులు పెట్టారని పాత వర్కులకు, యంత్రాలతో చేసిన వర్కులకు బిల్లులు పెట్టారని డిఆర్‌పిలు ఆరోపించారు. దీంతో డ్వామా పీడీ ఉపాధి సిబ్బందికి చేసిన పనుల అవకతవకలపై మరో సారి విచారణ చేపట్టాలని హెచ్చ రించారు. విచారణలో నిజాలు తేలితే ఉపాధి హామీ మండల సిబ్బంది తగిన మూల్యం చెల్లించి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధి హామీ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

భాకరాపేట ఎస్ఐ విఆర్‌కు బదిలీ


ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: క్రమశిక్షణా చర్యల్లో భాగంగా భాకరాపేట ఎస్ఐ విజయ్‌కుమార్ నాయక్‌ను విఆర్ కు బదిలీ చేస్తూ ఎస్‌పి ఎల్ సుబ్బరాయుడు ఉత్తర్వులిచ్చారు. సివిల్ కేసులో జోక్యం చేసుకొని తమని ఇబ్బంది పెడుతున్నారని ఎస్‌పికి నేరుగా ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. విచారణలో జోక్యం చేసుకున్నట్లు నిర్ధారణ కావడంతో తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. పోలీస్ శాఖ అంటే క్రమశిక్షణకు మారుపేరు అలాంటి శాఖలో పనిచేస్తున్న వారు తప్పని సరిగా క్రమ శిక్షణతో విధివిధానాలను పాటిస్తూ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, అదే సమయంలో చట్టం ప్రకారం మన పరిధి దాటకూడదని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే క్రమశిక్షణా చర్యలకు బాధ్యులు అవుతారని, ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎక్కడా పునరావృతం కాకూడదని ఆయన సూచించారు. ఎవరూ సివిల్ కేసు విషయాల్లో జోక్యం చేసుకోకూడదని, అధికారులను, సిబ్బందిని హెచ్చరించారు.

తీరనున్న నీటి దాహార్తి

నేడు రేణిగుంటకు గంగ నీరు

ప్రజాశక్తి -రేణిగుంట: గత రెండు సంవత్సరాలుగా తాగు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న రేణిగుంట ప్రజలకు సమస్య పరిష్కారం కానుంది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇక్కడ నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు పడుతున్న నీటి ఇబ్బందులను స్వయంగా చూసిన ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడి తెలుగుగంగ నీటిని రేణిగుంటకు విడుదల చేయనున్నారు. ఆయన చొరవతో ప్రాజెక్టు నుంచి రేణిగుంటకు ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటిని శనివారం నుంచి సరఫరా చేయనున్నారు. గతంలో అప్పటి ఎమ్మెల్యే, మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుని సుమారు 30 కోట్ల రూపాయలతో తెలుగంగ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆ తండ్రికి తగ్గ తనయుడుగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రాజెక్టు వదిలి నిర్వహించిన ట్రయల్స్‌ను ఎంపీడీవో విష్ణు చిరంజీవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణాధ్యక్షుడు మహబూబాషా, క్లస్టర్ ఇన్‌ఛార్జి డి పుష్పనాథం, కన్నన్ రెడ్డి పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల నివారణే లక్ష్యం



హెల్త్ క్లినిక్‌లను సందర్శిస్తున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మాతాశిశు మరణాల నివారణే లక్ష్యంగా వైద్య సిబ్బంది పని చేయాలని తిరుపతి జిల్లా టాస్క్‌ఫోర్స్ ప్రధాన అధికారి డాక్టర్ శ్రీనివాస రావు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ బృందంలోని జిల్లా గణాంకాధికారి నాగేంద్ర కుమార్, ఇన్‌ఛార్జి డీపీహెచ్ ఎంఒ బేబిరాణి, డీపీఓ ప్రకాష్ మండలంలోని పలు విలేజ్ హెల్త్ క్లినిక్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు, గర్భిణులు, బాలింతలు రక్తహీనతతో మరణించకూడదని, అందుకు సంబంధించిన వైద్య సదుపాయాలు సకాలంలో అందించి, రక్తహీనత సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రతి కాన్పు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగేలా చూడాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులకు ఇచ్చే బల వర్ధక ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని కోరారు. ఎప్పటి కప్పుడు గ్రామాల్లో సీజనల్ వ్యాధు లపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ స్థాయిలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏంపేడు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి సుధీర్ కుమార్, వైద్యులు రాహుల్ రాజ్, హెల్త్ సూపరువైజరు మంజుల, ఏఎన్ఎంలు ఎమ్ఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

ఆగస్టు 4 నుండి సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర

తిరుపతి ఐఆర్‌సిటీసీ ఏరియా మేనేజర్ వేణుగోపాల్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి ఐఆర్‌సీటీసీ భారతీయ రైల్వే అనుబంధ సంస్థ 'భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర కు ప్రత్యేక రైలు నడుపుతున్నారు. ఆగస్టు 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు 'సప్త జ్యోతిర్లింగ దివ్యదర్శన్ యాత్ర' ప్రారంభం కానుందని తిరుపతి పరిసర జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి రైల్వే స్టేషన్ ఏరియా మేనేజర్ వేణుగోపాల్ సంయుక్తంగా ప్రకటన ద్వారా తెలిపారు. అరుణాచలం, కన్యాకుమారి, మధురై, రామేశ్వరం, తంజావూరు, తిరుచ్చి, త్రివేండ్రం వంటి 7 క్షేత్రాలను సందర్శించనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 4వ తేదీ నుంచి 12వ తేదీ మధ్యాహ్నం వరకు యాత్ర ఉంటుందన్నారు. యాత్రా సమయంలో ఉదయం టీ, టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం (వెజిటేరియన్) అందించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. స్లీపర్ క్లాస్ రూ.14,250, 3ఎసీ రూ.21,900, 2 ఎసీ రూ.28,450 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎల్‌టీసీ (సెలవు ప్రయాణ భత్యం) సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చన్నారు. స్లీపర్ క్లాస్ వారికి రాత్రి బస నాన్ ఏసీ గదులు కేటాయించడంతోపాటు ఒక్కో గదికి ముగ్గురు లేదా నలుగురు ఉండాల్సి ఉంటుందన్నారు. వీరికి రైలుప్రయాణంలోనూ నాన్ ఏసీ ఉంటుందని తెలిపారు. 3 ఎసీ బుకింగ్ వారికి రాత్రి బస చేయడానికి ఏసీ గదుల సౌకర్యం ఉంటుందని.. బడ్జెట్ హోటల్‌లోనాన్ ఏసీ గదుల సౌకర్యం ఉంటుందని.. రైలు ప్రయాణం సైతం నాన్ ఏసీ ఉంటుందన్నారు. 2 ఏసీ బుకింగ్ చేసుకున్న వారికి గదుల సౌకర్యంతోపాటు పూర్తిగా ఏసీ ప్రయాణం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఐఆర్‌సీటీసీ కార్యాలయం, మూడో అంతస్తు, రైల్వే రిజర్వేషన్ కాంప్లెక్స్‌లో గాని, పవన్‌కుమార్ 8287932313, యేసయ్య 9281495853 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ హెచ్‌టిటిపి: డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఐఆర్‌సిటిసి టూరిజం .కామ్ వెబ్‌సైట్‌ను సంప్రదించ వచ్చని మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు.

ప్రభుత్వ భూములు ఆక్రమించారు..

- సర్వేచేసి పేదలకు ఇప్పించండి..
- తహశీల్దారుకు దళితుల వినతి



తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దళితులు

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: పెత్తందారులు తమ గ్రామ పరిసరాల్లో వున్న భూములు ఆక్రమించారని, రోజూ కూలిపని చేసుకుని జీవనం సాగించే తమకు ప్రస్తుతం ఎలాంటి జీవనం లేదని వెంటనే స్పందించి సర్వే చేసి భూములు తమకు ఇప్పించాలని మండల తమశీల్దారు మహమ్మద్ అలీఖాన్‌కు కుంభాకం గ్రామ దళితులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కుంభాకం గ్రామ దళితులు మాట్లాడుతూ కుంభాకం దళితవాడకు చెందిన తమకు తమ గ్రామంలో ఒక సెంటు భూమి కూడా లేదని, గ్రామంలో సుమారు 70 కుటుంబాలు కూలీ అనులపై ఆధారపడి జీవిస్తున్నామని తెలిపారు. తమ గ్రామంలో వున్న ఉన్న పశువులు మేత అనా దినం, చెరువు పోరంబోకు కాలువ మొత్తం కలిసి పశువుల భూమి మొత్తం సర్వే నంబర్ 204/207/లో 15 ఎకరాల 74 సెంట్లు భూమి వుందని, చెరువు పోరంబోకు కాలువ సర్వే నెంబరు 151, 196 నెంబర్లలోని10 ఎకరాల భూమిని అగ్ర కులానికి చెందిన తిరుపతి, చెన్నై, సూళ్లూరుపేటకు చెందిన స్థానికేతరులు కుక్కంబాకం గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచి కారని, లతా భర్త కారణ మనోహర్ కుంభాకం మాజీ సర్పంచి వంకా వెంకట కృష్ణయ్య కలిసి గ్రామస్తులకు ఎవరికి తెలియకుండా ఈ భూమిని కబ్జా చేసి విక్రయించారని తెలిపారు. గ్రామంలో పుట్టి పెరిగి సెంటు భూమి కూడా లేకుండా కూలి జీవితం సాగిస్తున్న దళిత కుటుం బాలపై కనికరం లేకుండా అగ్రకులానికి చెందిన వారు భూములను కబ్జాచేసి విక్రయిం చారన్నా రు. ఈ భూములు బడా బడా నాయకుల అండ దండలతో వీఆర్వో తేజరెడ్డి, సర్వేయరు వాసు ఆధ్వర్యంలో విక్రయించారని, కలెక్టర్ స్పందించి గ్రామ రెవెన్యూలో భూమిని సర్వే చేయించి స్థానికేతుల వద్ద ఉన్న భూమిని స్వాధీనం తమకు ఒక ఎకరం చొప్పున ఇప్పిస్తే సాగుచేసుకుంటామని తెలిపారు. ఈ భూమిని స్థానికేతరులకు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి వారిని వారి దగ్గర కొంత సొమ్మును కూడా రికవరీ చేయాలని కలెక్టర్‌ను కోరారు.

నేటి నుంచి టేప్ ఎక్స్‌పో - 2024



మాట్లాడుతున్న టేప్ ఎక్స్‌పో అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ది ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27, 28వ తేదీలలో రెండు రోజుల పాటు తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో టేప్ ఎక్స్‌పో -2024ను నిర్వహిస్తున్నట్లు ఆ అసోసియేషన్ ఛైర్మన్, అధ్యక్షులు కె.వెంకటేష్ బాబు, ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరులతో వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక టెక్నాలజీ విధానాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోతీసుకొస్తూ ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రతి ఏటా టేప్ ఎక్స్‌ఫోను ప్రదర్శిస్తున్నామన్నారు. ప్రస్తుతం రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఎక్స్ పో ప్రదర్శనలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, మ్యానుఫ్యాక్చర్స్ సంబంధించిన అన్ని రకాల ప్రాపర్టీస్, మెటీరియల్స్, టెక్నాలజీస్, మెషినరీ అండ్ ఎక్విప్‌మెంట్ ఎగ్జిబిషన్ తో పాటు ఎక్స్పర్ట్స్ తో పరిచయ, అవగాహన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. అంతేకాక సొంత ఇంటి కలలను నెరవేర్చుకోవడంతో పాటు ఆధునిక విధానంలో ఇంటి నిర్మాణాన్ని నిర్మితం చేసుకునే వారికి ఈ టేప్ ఎక్స్‌పో చక్కటి మార్గ దర్శకంగా తోడ్పడు తుంద న్నారు. ఈ ప్రదర్శనకు వచ్చే సందర్శ కులకు కూపన్ల ద్వారా గంట గంటకు లక్కీడిప్ ద్వారా ఆక్షణీయమైన బహుమతులు అందిస్తా మన్నారు. ఈ అవకాశాన్ని ప్రజ లందరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ సమావేశం లో అసోసియేషన్ కార్యదర్శి షణ్ముగం, మదన్ గోపాల్, సభ్యులు పాల్గొన్నారు.

కార్గిల్ వీరులకు ఘన నివాళి



రామచంద్రాపురం

ప్రజాశక్తి -రామచంద్రాపురం: దేశ రక్షణలో సైనికులదే కీలకపాత్ర అని వెటరన్స్ సైనిక స్కూల్ అధినేత డాక్టర్ బి శేషా రెడ్డి అన్నారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా కార్గిల్ వీరులకు సి రామాపురంలోని వెటరన్స్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ఘన నివాళులర్పించారు. శుక్రవారం తిరుపతిలోని వినాయక క్రీడా మైదానంలో వెటరన్స్ సైనిక స్కూల్ విద్యార్థులు సైనిక బ్యాండ్ తో 175 మంది విద్యార్థులు ఎన్సీసీ కాంటి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, సందీప్ రెడ్డి, పాఠశాల డీన్ సిఐహెచ్ ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ పిఆర్ఎస్ చక్రవర్తి, సైనిక ఉద్యోగ సంఘాల నాయకులు, మాజీ సైనిక ఉద్యోగులు, సైనిక పాఠశాల విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి హైస్కూల్లో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి ఆకారంలో కూర్చొని కార్గిల్ యోధులకు సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : కార్గిల్ విజయ దివోత్సవం సందర్భంగా శుక్రవారం వేదవ్యాస విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద కార్గిల్ సైనికులకు ఘన నివాళులర్పిం చారు. వేద వ్యాస ఆధ్వర్యంలో వైదవ్యాస ఛైర్మన్ నారాయణ బాబు తమ సిబ్బందితో కలిసి కార్గిల్ వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వేదవాస ఛైర్మన్, డైరెక్టర్ వెంకటే శ్వర్లు , కళాశాల వైస్ ఛైర్మన్ రావూరి బాలాజీ కార్గిల్ వీరుల త్యాగా లను ప్రశంసించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి జాతీయ జెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వేదవ్యాస విద్యాసంస్థల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సమంత్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, పుత్తూరు స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్ మహేష్ రాజు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పాఠశాల, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి: కార్గిల్ వీరులకు స్థానిక కార్గిల్ సర్కిల్ వద్ద శుక్రవారం మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో జోహార్లు అర్పించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మాజీ సైనికులను సన్మానించారు.

క్రైం న్యూస్

పది మంది స్మగ్లర్లు అరెస్టు

ఆరు ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అటవీ పరిధి తిరుపతి జిల్లా నాయుడుపేట అటవీ ప్రాంతంలో శుక్రవారం పది మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి ఆరు ఎర్రచందనం దుంగలు, రెండు కార్లను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్సు ఇన్‌ఛార్జి, ఎస్‌పి సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్‌ఐ కె కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె సురేష్ బాబుకు చెందిన బృందం దొరవారి సత్రం-నాయుడుపేట అటవీ ప్రాంతం వైపు కూంబింగ్ చేపట్టారన్నారు. అక్కడి నుంచి సూళ్లూరుపేట బీటు పరిధిలో తల్లంపాడు గ్రామం సమీపంలో నెల్లూరు- చెన్నై జాతీయ రహదారిలో వాహనాలను తనిఖీ చేపట్టారన్నారు. ఆ సమయంలో అటుగా వచ్చిన రెండు కార్లను టాస్క్ ఫోర్సు పోలీసులను చూడడంతో కొద్ది దూరంలోనే వాహనాలు ఆపేసి పారిపో యేందుకు యత్నించారన్నారు. టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి 10 మందిని పట్టుకున్నారన్నారని తెలిపారు. వీరు తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా ఆనైకట్టుకు చెందిన రాజమణి గోవిందస్వామి, విజయకుమార్ , శివకుమార్ వెల్లియన్ , కుమార్ ముత్తు , అరుల్ ముత్తుస్వామి, ప్రభు రాజి, ఆశోక్ కుమార్, ఎం.గోపి, జ్ఞానశేఖర్, చిన్నతంబి , పూవరాసన్ వరదన్ లుగా గుర్తించి అరెస్టు చేశామన్నారు. పారిపోయిన మరి కొంత మంది కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ సీఐ శ్రీనివాసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి సమీపంలోని శ్రీవారిమెట్టు వద్ద ఏడు ఎర్రచందనం దుంగలతో పాటు కారును స్వాధీనం చేసుకోగా, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన వై విశ్వనాథ్ టీమ్ గురువారం అర్ధరాత్రి శ్రీవారిమెట్టు పార్కింగ్ నుంచి జూపార్కు వైపు కూంబింగ్ చేసుకుంటూ వెళుతుండగా, జూపార్క్ ప్రహరీ గోడ వద్ద కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలు పెడుతుండటాన్ని గమనించారు. దీంతో వారిని సమీపించే లోపు, టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసి ఆ వ్యక్తులు పారిపోయారు. కారులో ఎర్రచందనం దుంగలు నాలుగు ఉన్నాయి. వాటితో పాటు కారును స్వాధీనం చేసుకుని, పారిపోయిన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తిరుమల రెండవ ఘాట్ రోడ్డు 36వ కల్వర్టు వద్ద అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేసుకుని వెళుతుండగా, అక్కడ ముగ్గురు అనుమానిత వ్యక్తులు కనిపించారు. వీరిని ప్రశ్నించగా, వీరిని జూపార్కు సమీపం నుంచి పారిపోయిన వ్యక్తులుగా గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకుని, సమీపంలో దాచి ఉంచిన మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరుకు చెందిన గోపి అయ్యాకన్ను , శివరాజ్ మాణిక్యం, గోవిందరాజ్ లుగా గుర్తించారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేశారు. సీఐ సురేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో భార్యాభర్తలు అరెస్టు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి అత్యాచారం కేసులో భర్త, అతనికి సహకరించిన భార్యను తిరుపతి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి రూరల్ సీఐ తమీం అహ్మద్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి రూరల్ పుదుపట్ల గ్రామానికి చెందిన సదాశివం ప్రణవ్ కృష్ణ (34), వెంకట్ రెడ్డి కృష్ణ కిషోర్ రెడ్డి (35) ఇద్దరూ భార్యాభర్తలు సదాశివం ప్రణవ్ క్రిష్ణ తిరుపతిలో తనతో పాటు చదువుతున్న ఒక మహిళను తన ఇంటికి తీసుకు వెళ్లింది. ఆమె తన భర్త వెంకిరెడ్డి క్రిష్ణకిషోర్ రెడ్డి కలిసి ఆ మహిళకు కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి ఇచ్చి, తన భర్త చేత లైంగిక వేధింపులకు గురి చేసింది ఈ విషయాన్ని వీడియో, ఫొటోలు తీసి ఆ మహిళకు, ఆమె అన్నకు, ఆమెకు కాబోయే భర్తకు పంపి డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితురాలు తిరుపతి రూరల్ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు స్పందించి నిందితులు భార్యాభర్తలను చేర్లోపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నిందితులను రిమాండ్ కు తరలించారు.



సమావేశంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు

గోవిందమ్మ ఆలయానికి పూర్వ వైభవం

ఆలయ ధర్మకర్త మండలి వెల్లడి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపాల్టీలోని గేట్ పుత్తూరులోని గోవిందమ్మ ఆలయానికి పూర్వ వైభవం తెస్తామని ఆలయ ధర్మకర్తలి మండలి వెల్లడించింది. ధర్మకర్త మండలి ఎంఎంపొన్నుస్వామి అధ్యక్షతన పుత్తూరు మాజీ ఎంపీపీ డిఎన్, పుత్తూరు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ డిఎస్ గణేష్ ఆధ్వర్యంలో గోవిందమ్మ ఆలయం అభివృద్ధిపై శుక్రవారం చర్చించారు. అనంతరం నగరి నియోజక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు మొక్కుబడిగా108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గోవిందమ్మ ఆలయ పరిసరాల్లో శుభ్రత పాటించాలని, గుడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొక్కులు చెల్లించేలా సౌకర్యాలు కల్పించాలని, ఆలయంలో బోరు బావికి మరమ్మతులు చేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో విడి అశోక్, ఎస్ బాలాజీ, ఎంఎస్ శేఖర్, ఇళయరాజా, పిఎస్ రాజా, ఎంకె శంకర్, ఏజి నటరాజన్, ఎంజి కైలాసం, గ్రామ పెద్దలు ఎంకె అర్ముగం, ఎంకె వేలన్, పి కుమరన్, ఎన్‌సి శేఖర్, ఎమ్ఎస్ గణేశన్, ఎమ్‌వి గోవిందన్, రాజా, సురేష్, ఎమ్ఎస్ కృష్ణన్, అప్పస్వామి, సుందరం పాల్గొన్నారు.